## గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ సి.ప్రవీణ్ కుమార్

-

## క్రిమినల్ అప్పీలు నెం.239/2016

-

**తీర్పు:**

పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపూర్, లోని ఆరవ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) సెషన్స్ కేసు నెం.213/2011 లో నిందితులను నిర్దోషిగా పేర్కొనుచూ 1 నుండి 7 మరియు 11 నుండి 13 భౌతిక వస్తువులు (మెటీరియల్ ఆబ్జెక్ట్ ) స్వాధీన ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది.

**2.** అప్పీలుదారులు 1 నుండి 4 లు మృతుని కుమార్తెలు కాగా, అప్పీలుదారులు 2 మరియు 3 ల మృతిని భార్యా మరియు కుమారుడు.

**3.** ప్రాసిక్యూషన్ కథనము ప్రకారము తేదీ. 06-01-2010 న మధ్యాహ్న అనంతరము ఏ-1 మరియు ఏ-2 లు ఆ రోజు నాగేశ్వర రావు(మృతుడు) వద్దకు వచ్చి, రూ.1300/- లలో రూ.1000/- ను కిరాయి కొరకు ముందస్తు సొమ్ముగా చెల్లించేను. తేదీలు 7/8.01.2010 ల మధ్య రాత్రి గుర్తు తెలియని అజ్ఞాత వ్యక్తులు కిరాయి దారులుగా చెప్పుకుంటూ, అతని వద్దకు వచ్చి, అతని పైన పడి టర్కీ టవలుతో బలవంతముగా ఊపిరి అడకుండా చేసి మరియు అతనిని చంపేశారు. ఏ తరువాత, నిందితులు అనగా ఏ-1 నుండి ఏ -3 లు బీరువా తెరిచి, అందులో నుంచి బంగారు నగల దొంగతనమునకు  పాల్పడినారు.ఈ ఆరోపణలపై క్రైమ్ నెం.6/2010 కేసుగా నమోదు చేయబడినది. ఆ తరువాత, అంశములోనికి పోలీసులు దర్యాప్తు చేసి, ఆరోపణ పత్రము (చార్జి షీట్) దాఖలు చేయబడినది. ప్రత్యేక అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, నర్సాపూర్ చే ఐ.పి.సి సెక్షన్లు 320,120-బి మరియు 380 క్రింద శిక్షింపబడు నేరములపై, పి.ఆర్.సి.నెం.40/2010 గా తీసుకొనబడినది.

**4.** నిందితుడు హాజరైన తరువాత, సి.ఆర్.పి.సి. సెక్షన్ 207 క్రింద నిందితుడను సాక్ష్య పత్రముల కాపీ అందచేయబడినవి. ఆ తరువాత, కేసు సెషన్స్ జడ్జి కోర్టుకు విచారణకు పంపబడినది, ఏలూరు, జిల్లా సెషన్స్ జడ్జి కోర్టులో సెషన్స్ కేసు. నెం.213/2011 గా నమోదు చేయబడినది.

**5.** నిందితుల హాజరీపై ఆరోపణలు నిర్దిష్ట పర్చబడినవి.విచారణ సందర్భములో, ప్రాసిక్యూషన్ వారు

పి.డబ్ల్యూ 1 నుండి 17 లను పరీక్షించి, మరియు ఎక్స్.బిట్లు.పి.–1 నుండి పి.25 లు గుర్తింపబడినవి. సాక్ష్యములను నమోదు చేసిన తరువాత, నిందితులను నిరపరాధులుగా పేర్కొనుచూ, భౌతిక వస్తువులు 1 నుండి 7 మరియు 11 నుండి 13 ల యొక్క స్వాధీనము కొరకు ఉత్తర్వు ఇవ్వబడినది. భౌతిక వస్తువులు 1 నుండి 7 మరియు 11 ల స్వాధీనత మేరకు తీర్పును సవాలు చేస్తూ ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది.

6. ఆమె 06-01-2010 నా తన తండ్రి దగ్గరకు వెళ్ళినట్లుగా, మృతుని కుమార్తె అయిన సి.డబ్ల్యూ.–1 తన సాక్ష్యములో వాంగ్మూలము నిచ్చెను.ఆ రోజున, పనిమనిషిరానందువలన ఇల్లు శుభ్రము చేయుటలో తన తండ్రికి సహాయపడెను.తరువాత, తేదీ.08-01-2010 న , ఉదయం 9.00 గం'' లకు ఇరుగు పొరుగు వారి నుండి, గుర్తు తెలియని వ్యక్తులు తన తండ్రిని హత్య చేసినట్లు తనకు ఫోన్ వచ్చినది. వెంటనే, ఆమె తన తండ్రి ఇంటికి వెళ్ళి చూడగా, తన తండ్రి చనిపోయిఉన్నాడు. అన్ని వస్తువులు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. బీరువా తలుపులు తెరచి ఉన్నట్లు మరియు మృతుని శరీరము పై బంగారు గొలుసు కూడా ఉంది.భౌతిక వస్తువులు ఎం.ఓ 1 నుంచి 7 వరకు తమకు చెందినవిగా గుర్తించినది.క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో, ఎం. ఓ. 1 నుండి 7 వరకు ఈ కేసు సృష్టించడము జరిగిందన్న సూచనను పిడబ్ల్యు 1 తిరస్కరించింది.

7. పిడబ్ల్యు 2, పిడబ్ల్యు 1 యొక్క నాయనమ్మ (తండ్రి తల్లి) ఆమె కూడా సంఘటన గురించి చెబుతూ మృతుని ఇంట్లో కనిపించకుండా పోయిన బంగారు నగలను గురించి వివరిస్తూ సాక్ష్యం చెప్పింది.

8. ప్రాసిక్యూషన్ కథనాన్ని బట్టి మరియు క్రాస్ ఎగ్జామినేషన్లో చేసిన సూచనల బట్టి , నిందితుడు ఎం. ఓ. 1 నుండి 7 మరియు 11 వరకు తనవని చెప్పలేదనే విషయము విశదమవుతుంది. అందుకు భిన్నముగా, వాటిని వాళ్ళ దగ్గరనుంచి రాబట్టు కున్నాడన్న విషయాన్ని నిరాకరించాడు. సంఘటన పిడబ్ల్యు 1 తల్లిదండ్రుల ఇంట్లో జరిగిందని, మరియు బంగారు ఆభరణాలు ఆ ఇంట్లో కనిపించలేదని, సంఘటన జరిగిన వెంటనే బంగారు ఆభరణాలు, నగదు కనబడుటలేదని ఫిర్యాదు దాఖలు చేయబడినట్లుగా రికార్డు వెల్లడిస్తుంది.

9. విద్యావంతుడైన పబ్లిక్ ప్రోసిక్యూటర్ వాదనలను వినిపిస్తూ నిందితుడి వద్ద నుంచి స్వాధీన పరచుకున్న బంగారు వస్తువులు మృతుని ఇంటినుంచి దొంగిలించబడ్డాయని వివరించాడు.నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న నగదు మరియు బంగారం మరో ఇతర నేరానికి చెందినవని ప్రాసిక్యూషన్ వాదన కాదు.పై విషయాల దృష్ట్యా, అప్పీలుదారులు ఎం. ఓ. 1

నుండి 7 మరియు 11 వరకు తిరిగి స్వాధీనపరచుకొనేందుకు అర్హులు.

**10.** తదనుసారం, ఎం. ఓ. లు 1 నుండి 7 మరియు 11 ను చట్ట ప్రకారము సరియైన రశీదు తీసుకొని అప్పీలుదారులకు తిరిగి ఇవ్వవలసిందిగా క్రింది కోర్టును ఆదేశిస్తూ క్రిమినల్ అప్పీలు అనుమతించడమైనది.

పర్యవసానంగా, ఈ అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే వాటిని ముగించడమైనది..

న్యాయమూర్తి,సి. ప్రవీణ్ కుమార్

తేదీ: 11.04.2016